# నడిపించు నా నావ

**పల్లవి**

```
D                          A             D
నడిపించు నా నావ - నడి సంద్రమున దేవా

     Bm            G      A           D
నవ జీవన మార్గమున - నా జన్మ తరియింప            ||నడిపించు||
```

**చరణం 1**

```
 D            Bm      A               G
నా జీవిత తీరమున - నా అపజయ భారమున

    A     G           D     Bm        A      D
నలిగిన నా హృదయమును - నడిపించుము లోతునకు

D                           A           D
నాయాత్మ విరబూయ - నా దీక్ష ఫలియింప

     Bm            G      A          D
నా నావలో కాలిడుము - నా సేవ జేకొనుము            ||నడిపించు||
```

**చరణం 2**

రాత్రంతయు శ్రమపడినా - రాలేదు ప్రభూ జయము

రహదారులు వెదకినను - రాదాయెను ప్రతిఫలము

రక్షించు నీ సిలువ - రమణీయ లోతులలో

రతనాలను వెదకుటలో - రాజిల్లు నా పడవ ||నడిపించు||

**చరనం 3**

ఆత్మార్పణ చేయకయే - ఆశించితి నీ చెలిమి

అహమును ప్రేమించుచునే - అరసితి ప్రభు నీ కలిమి

ఆశ నిరాశాయే - ఆవేద నెదురాయే

ఆధ్యాత్మిక లేమిగని - అల్లాడె నా వలలు ||నడిపించు||

**చరనం 4**

ప్రభు మార్గము విడచితిని - ప్రార్థించుట మానితిని

ప్రభు వాక్యము వదలితిని - పరమార్థము మరచితిని

ప్రపంచ నటనలలో - ప్రావీణ్యమును పొంది

ఫలహీనుడనై యిపుడు - పాటింతు నీ మాట ||నడిపించు||

**చరనం 5**

ప్రభు యేసుని శిష్యుడనై - ప్రభు ప్రేమలో పాదుకొని

ప్రకతింతును లోకములో - పరిశుద్ధుడని ప్రేమకథ

పరమాత్మ ప్రోక్షణలో - పరిపూర్ణ సమర్పణతో

ప్రాణంబును ప్రభు కొరకు - పానార్పణము జేతు ||నడిపించు||

**Lyrics: Rev. Dr. A. B. Masilamani**

**Tune: Dr Jacob Prabhu**